epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 | సంచిక : 24 | ఆదివారం, 21 డిసెంబర్ 2025




## రోడ్డు భద్రతా మాసోత్సవాన్ని సక్సెస్ చేయాలి

### రవాణా శాఖ మంత్రి పొన్నం



**జనగామ, మన చౌరాస్తా :** రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించడమే లక్ష్యంగా జనవరి మాసంలో జరిగే జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు లో తీసుకోవాల్సిన కార్యాచరణ పై సచివాలయంలో సిఎస్ కే.రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ ఇలాంబర్తి లతో కలసి రవాణా శాఖ మంత్రి పొన్నం జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్టీసీ, రవాణా, ఆర్ అండ్ బి, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అయ్యో.. శ్రీహరి!

## ఆహ్వానమా.. అవమానమా..!

- స్టేషన్‌ఘన్‌పూర్‌లో గమ్మత్తు రాజకీయం
- 'కడియం' ఫొటోతో గులాబీ శ్రేణుల ఫ్లెక్సీ
- సర్పంచ్ల సన్మానానికి రమ్మని స్వాగతం
- ఫ్లెక్సీ తొలగింపు.. పలువురి నాయకుల అరెస్ట్

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** స్టేషన్ఘన్‌పూర్ నియోజకవర్గంలో రాజకీయం రోజురోజుకు రసవత్తరంగా మారుతంది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి అనంతరం మారిన పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తాను ఇంకా బీఆర్ఎస్ సభ్యుడినేనని స్పీకర్‌కు అఫిడవిట్ సమర్పించడంతో నియోజకవర్గంలో మరోసారి రాజకీయ దుమారం రేపింది. దీనికి తోడు స్థానిక బీఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నిత్యం కడియం విమర్శలు చేస్తూ సవాళ్లు విరుసుతున్నారు. తాజా స్థానిక లీడర్లు సైతం కడియం శ్రీహరికి భారీ షాక్ ఇచ్చారు.

### ఆహ్వానమా.. అవమానమా..?

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఇటీవల గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు సన్మానం నిర్వహించారు. ఈ సన్మానానికి "మా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్వాగతం" అంటూ బీఆర్ఎస్ శ్రేణులు శనివారం భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం తీవ్ర వివాదానికి దారితీసింది. ఫ్లెక్సీ తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగడంతో బీఆర్ఎస్ నాయకులు వారిని అడ్డుకున్నారు. దీంతో క్షణాల్లో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు జోక్యం చేసుకొని పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేశారు. ఈ ఘటనతో స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉదయం నుంచే రాజకీయం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కడియం శ్రీహరికి ఇలా ఆహ్వానం పేరుతో అవమానించడంపై స్థానిక కాంగ్రెస్ నేతలు సైతం గుర్రు మీదున్నట్టు తెలుస్తోంది. ఈ పరిస్థితులను గమనిస్తున్న ప్రజలు రాబోయే రోజుల్లో ఇంకెన్ని వింతలు చూడాలో అని ముక్కన వేలేసుకుంటున్నారు.







# రాబోయే రోజుల్లో అధికారం మనదే..

## హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులకు హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. మండల అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యం లో పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. భీమదేవరపల్లి మండలం సాయి నగర్ గ్రామ పంచాయతీ నూతన ఉపసర్పంచ్ నాయిని రవీందర్, వార్డు సభ్యులు కూన స్వప్న, బోడ సంపత్లు మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే కూన రాజు (పాల), కూన సమ్మయ్య, కూన రాజయ్య, పోలు సుభాస్, ఆళ్ల సాంబరాజు, కూన చంద్రయ్య, కూన రాజు, సల్వాల శ్రీనివాస్, మసాని కిరణ్, శిరీష తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కొత్తపల్లి గ్రామ సర్పంచ్ శిఖ ప్రదీప్, సీనియర్ నాయకులు రాగం రమేష్, కొత్తపల్లి గ్రామ అధ్యక్షులు పోలు మహేందర్, సాయినగర్ గ్రామ అధ్యక్షులు దుర్గాని రవీందర్, రేణుకుంట్ల శ్రీనాథ్ (బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షులు), సర్జన శంకర్, పూసల సంపత్, పతిపాక మధుకర్, సామల సతీష్ పాల్గొన్నారు. అలాగే కొత్తపల్లి గ్రామ మహిళా అధ్యక్షురాలు కాసగోని మానస, సాయినగర్ గ్రామ మహిళా అధ్యక్షురాలు సట్ల చిన్న మంజుల, పెద్ద మంజుల, ప్రతిపాక స్రవంతి, మాసని శిరీష, దుర్గానీ లావణ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సమాజ సేవకులు మన ఫొటోగ్రాఫర్లు

**హనుమకొండ, మన చౌరాస్తా :** ఫొటో గ్రాఫర్లు సమాజ సేవకులు పలువురు వక్తలు కొనియాడారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటో గ్రఫీ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే సంఘానికి సేవ చేసిన జనగామ ఫొటోగ్రాఫర్లు రచ్చ మోహన్, లింగమూర్తి , రాము, శ్రీనివాస్లను హనుకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా సన్మానించారు.

## టీఆర్పీ నార్త్ తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్గా బ్రహ్మచారి



**జనగామ, మన చౌరాస్తా** : తెలంగాణ రాజ్యాధికార పార్టీ సోషల్ మీడియా నార్త్ తెలంగాణ కన్వీనర్గా కాసోజు బ్రహ్మచారిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్, మదం రజినీ కుమార్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఆకుల మనోజ్ , సౌత్ సోషల్ మీడియా కన్వీనర్ మార్త శ్రీనివాస్, పార్టీ కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# 'ఉపాధి' చట్టాన్ని నీరుగార్చేందుకు కుట్ర

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ పార్లమెంట్లో జి రామ్ జి ఉపాధి బిల్లును ప్రవేశపెట్టింది. వ్యవసాయ కార్మికులకు, పేదలకు తీవ్రంగా నష్టం చేసే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సీపీఎం కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెట్టిపల్లి సత్తిరెడ్డి, మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం రద్దు చేసేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. దానిని వెంటనే మానుకోవాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఉల్లంపల్లి సాయిలు, నీల భిక్షపతి, నాయకులు ఆరుట్ల రవీందర్, తాడూరి నరేష్, తాడూరి ప్రశాంత్, మల్కాని కనకయ్య, ఎండీ గోరేమియా, తాడూరి ప్రవీణ్, తాడూరి భారత్ కుమార్, నీల ప్రవీణ్, చింతల అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న చెరువు కాలుషితం



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో ఉన్న మల్లన్న చెరువు డ్రైనేజీ నీరుతో కలువడం వల్ల పూర్తిగా కలుషితం అవుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సుమారు రూ.2 కోట్ల రూపాయలతో మల్లన్న చెరువును సుందరీకరణ చేసినట్లు తెలిపారు. మల్లన్న చెరువును తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలతో నింపడం జరిగిందని, కానీ ఆలయ సమీపంలో ఉన్న గృహాల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు మల్లన్న చెరువులో కలిసి తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందన్నారు. రానున్న మల్లన్న జాతర ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ఆలయ అధికారులు, గ్రామ పంచాయతీ పూర్తిగా పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే మల్లన్న చెరువును పరిశీలించి, శుద్ధమైన నీరును భక్తులకు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆలయ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 28, 29 తేదీల్లో జనగామ జిల్లా కేంద్రంలో రాష్ట్ర విద్యాసదస్సు, రాష్ట్ర కమిటీ విస్తృత సమావేశాలు నిర్వహించనున్నట్లు సంఘం మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఇ. నర్సింహులు తెలిపారు. ఈ రాష్ట్ర విద్యాసదస్సులో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, సురేఖ, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, యశస్వినీరెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్,రాష్ట్ర విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తదితర ప్రముఖులు పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు. టీయస్ యూటీఏఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు నేతృత్వంలో మండల విద్యాధికారి పడాల విష్ణుమూర్తి, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మిస్ట్రెస్ విద్యారాణి సమక్షములో రాష్ట్ర విద్యాసదస్సు పోస్టర్ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా విద్యను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అణగారిన, బడుగు, బలహీన వర్గాల పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో తగిన మౌలిక వసతులు కల్పించి, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్ కుమార్, రాజశేఖర్, శ్రీకాంత్, రత్నాకర్, రాజు, మల్లయ్య, కృష్ణమూర్తి, కటకం శీనివాస్, కేరళ హరి ప్రసాద్, గడ్డం సంతోష్ కుమార్, ఉమాదేవి, మార్త, జ్యోతి, హేమలత తదితరులు పాల్గన్నారు.

# సెట్విన్ ఉపాధి శిక్షణ కేంద్రం పరిశీలన



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ కాంప్లెక్స్లో కొనసాగుతున్న సెట్విన్ ఉపాధి శిక్షణ కేంద్రాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ కేంద్రంలో అందిస్తున్న వివిధ ఉపాధి శిక్షణ కార్యక్రమాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో హుస్నాబాద్లో సెట్విన్ ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కేడం లింగమూర్తి పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసిన 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయసు గల ఔత్సాహికులు సెట్విన్ కేంద్రంలో అందిస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నామమాత్రపు ఫీజులతో ఐదు రకాల ఉపాధి శిక్షణ కోర్సులు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు అవసరమైన సర్టిఫికెట్లు సమర్పించి శిక్షణ కేంద్రంలో చేరి, స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలని కేడం లింగమూర్తి పిలుపునిచ్చారు.

# కేంద్రం కుట్రలపై పోరాటం

## సీపీఎం జిల్లా నేత వెంకట్ మావో



**చేర్యాల, మన చౌరాస్తా :** ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్రలు పన్నుతుందని, ఆ కుట్రలను తిప్పికొట్టేందుకు సిపిఎం పోరాడుతుందని, ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన ఉపాధి హామీ పథకం పత్రాలను పాత బస్టాండ్ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా వెంకట్ మావో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం సవరణలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొన సాగుతుందని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న కుట్రలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్రలు చేస్తుందని ఈ కుట్రలను తీవ్రంగా వ్య తిరేకిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్, అముదాలనర్సిరెడ్డి, పోలోజు శ్రీహరి, ఇప్పకా యల శోభ, తుప్పతి రాజు, నంగి మైసయ్య, గుండ్ర రవీందర్, యాడారం బ్రహ్మయ్య, కత్తుల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# మల్లన్న చెరువు కాలుషితం



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో ఉన్న మల్లన్న చెరువు డ్రైనేజీ నీరు తో కలువడం వల్ల పూర్తిగా కలుషితం అవుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సుమారు రూ.2 కోట్ల రూపాయలతో మల్లన్న చెరువును సుందరీకరణ చేసినట్లు తెలిపారు. మల్లన్న చెరువును తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలతో నింపడం జరిగిందని, కానీ ఆలయ సమీపంలో ఉన్న గృహాల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు మల్లన్న చెరువులో కలిసి తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందన్నారు. రానున్న మల్లన్న జాతర ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో ఆలయ అధికారులు, గ్రామ పంచాయతీ పూర్తిగా పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే మల్లన్న చెరువును పరిశీలించి, శుద్ధమైన నీరును భక్తులకు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆలయ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సోమనాథ కళా పీఠం పురస్కారాలకు ఎంపిక

**పాలకుర్తి, మన చౌరాస్తా :** తెలంగాణ ఆది కవి పాల్కురికి సోమనాథుని జన్మస్థలమైన జనగామ జిల్లా పాలకుర్తిలోని సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక 2023-24 ద్వైవార్షిక పురస్కార గ్రహీతల ఎంపిక ప్రక్రియ పూర్తి అయినట్టు పీఠం అధ్యక్ష కార్యదర్శులు డా. రాపోలు సత్యనారాయణ, ఇమ్మడి దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమనాథ సాహిత్య పురస్కారంకు డా. దివాకర్ల రాజేశ్వరి (బెంగళూరు), "సోమనాథ సామాజిక శోధన పురస్కారం" కు డా. పండి తారాధ్యుల సీత (ద్వారకా తిరుమల, ఏలూరు జిల్లా), "సోమనాథ రంగస్థల పురస్కారం" కు మోహన్ సేనాపతి (హైదరాబాద్), "పందిళ్ల శేఖర్ బాబు రాజయ్య శాస్త్రి స్వచ్ఛంద భాషా సేవ పురస్కారం" కు కోడిహళ్లి మురళీ మోహన్ (అనంతపురము జిల్లా), "వి చలపతి రావు సాహిత్య పురస్కారం" కు డా. చెన్నమనేని పద్మ (బోర్నపల్లి, జగిత్యాల జిల్లా), "బండారు తమ్మయ్య సాహిత్య పురస్కారం" కు డా. దామెర వెంకట సూర్యా రావు (విశాఖపట్ట ణం), "డా. రాపోలు సోమయ్య ప్రతిభా పురస్కా రం" కు బొడిగె సూర్య ప్రకాశ్ (లక్ష్మినారాయణ పురం, పాలకుర్తి మండలం), దేవగిరి రాజయ్య స్మారక బిరుదు కు డా. కె. బాలస్వామి (మరికల్, నారాయణపేట జిల్లా) ఎంపికయ్యా రు. రాపోలు ఆనంద భాస్కర్, డా. లింగంపల్లి రామచంద్ర, డా. టి. శ్రీరంగ స్వామి, డా. మార్గం లక్ష్మీనారాయణ (సమన్వయకర్త) లతో కూడిన న్యాయ నిర్ణాయక మండలి ఈ ఎంపిక చేసింది. డిసెంబర్ 31 బుధవారం పాలకుర్తి లో పురస్కారాలు ప్రదానం చేయనున్నరు.

# రేపటి ప్రజావాణి రద్దు : కలెక్టర్



**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 22న జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. 22న అన్ని గ్రామ పంచాయతీ లలో జరిగే మొదటి సమావేశంలో భాగంగా సర్పంచ్, వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకరణ కార్య క్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కా ర్యక్రమాన్ని ఎంపీడీఓ, తహసీల్దార్లు పర్యవేక్షణ చేయాలిసి ఉంటుందన్నారు. అందువల్ల 22 న జరగాలిసిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించగలరని కోరారు.



# వల్మిడిలో జిల్లా జడ్జి ప్రతిమ పూజలు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వల్మిడి రామాలయాన్ని జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ, అదనపు న్యాయమూర్తి సుచరిత శనివారం సందర్శించారు. ఆలయంలో శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచల ను అందజేశారు. అనంతరం ఆలయ చరిత్రను, అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుందర చార్యులు, పాలకుర్తి దేవస్థానం ఆలయ అర్చకుడు డి.వి.ఆర్ శర్మ, దేవగిరి అనిల్ శర్మ, అనిత, సునీత కుమారస్వామి పాల్గొన్నారు.

# హన్మంతాపూర్ పాఠశాలలో అతిథి భోజనం




**నర్మెట, మన చౌరాస్తా :** జనగామ జిల్లా నర్మెట మండలం హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సాఫ్ట్వేర్ ఉద్యోగి దూసరి పవన్ కుమార్, అశ్విని దంపతులు తమ మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు చికెన్, స్వీట్స్ తో విందు భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ మాట్లా డుతూ దాతలు ఏదైనా మనకు మంచి అనిపించేటప్పుడు ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేయాలని, బంధుమిత్రులకు పెట్టడం వల్ల వచ్చే తృప్తి వంద మంది పేద విద్యార్థులకు పెట్టడం వల్ల వచ్చే తృప్తి తక్కువేంకాదని అన్నారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన, ఉపాధ్యాయులు పి.విద్యావతి, టి.మరియమ్మ, అంగన్వాడి టీచర్లు మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే కర్తవ్యం కావాలి

## మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ముల్కనూర్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి స్వగృహానికి మర్యాదపూర్వకంగా వెళ్లి ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి నూతనంగా ఎన్నికైన ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, ఉపసర్పంచ్ కాసగోని మమత బాలకృష్ణతో పాటు వార్డు సభ్యులను శాలువాలతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం భీమదేవరపల్లి మండల కేంద్ర సర్పంచ్గా ఎన్నికైన మాచర్ల కుమారస్వామి, ఉప సర్పంచ్ కొమురయ్యలను ఆయన ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా సమన్వయంతో పనిచేసి ముల్కనూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# అందరి కృషితో కాంగ్రెస్ విజయం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** కార్యకర్తలంతా కలిసి కట్టుగా పని చేసి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మెజార్టీ సంఖ్యలో విజయం సాధించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో త్వరలో జరిగే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లోను కొనసాగించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శనివారం మండలంలో నూతనంగా ఎన్నికైన 17 మంది కాంగ్రెస్ సర్పంచుతో పాటు ఉప సర్పంచ్ లను పాలకుర్తి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్, మండల సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.






# ప్రభాకర్ పోరాటం మరువలేనిది

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామంలో బహుజన ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజాసంఘాల జేఏసీ నాయకులు చెప్యాల ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకుడు కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య పాల్గొని మాట్లాడారు. మారుమూల గ్రామంలో, సరైన బస్సు సౌకర్యం కూడా లేని పరిస్థితుల్లో జన్మించిన చెప్యాల ప్రభాకర్ బహుజన చైతన్యాన్ని ప్రజల్లో నాటేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని వారు గుర్తు చేశారు. నాటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించి, బహుజన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడిగా చెప్యాల ప్రభాకర్ నిలిచారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో జేఏసీ ఆధ్వర్యంలో ఆయన చేసిన త్యాగాలు, పోరాటాలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చెప్యాల ప్రకాష్, మాట్ల వెంకటస్వామి, కండే సుధాకర్, మాట్ల హరికుమార్, అంబాల చక్రపాణి, కొమ్ముల నాగేష్, జగదీష్, పచునూరి కర్ణాకర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి



**వరంగల్, మన చౌరాస్తా :** బల్దియా పరిధి 19వ డివిజన్ కాశీబుగ్గ ప్రాంతంలో బల్దియా సాధారణ నిధులు రూ.46.5 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు, డ్రైన్ పనులకు శనివారం చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి తో పని చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు ఫుర్ఖాన్, ఓని స్వర్ణలత, జిడబ్ల్యూఎంసీ ఈఈ సంతోష్ బాబు, తహసీల్దార్ శ్రీకాంత్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ జాతరపై కలెక్టర్ సమీక్ష

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లోని శ్రీ వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేస్తున్న, చేయాల్సిన ఏర్పాట్లను గురించి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జనవరి 9 నుండి 18వ తేదీ వరకు జరిగే కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి జాతర బ్రహ్మోత్సవాలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జాతర బ్రహ్మోత్సవాల నేపథ్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యాలు మెరుగ్గా ఉండాలన్నారు. బ్రహ్మోత్సవాలు జరుగుతున్న దృష్ట్యా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ బస్సుల పార్కింగ్ కు తగిన స్థలంలో ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు వీలైనన్ని బస్సు సర్వీసులను కల్పించాలన్నారు. జాతర కు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డి ఎం హెచ్ వో ను ఆదేశించారు. తాత్కాలిక టాయిలెట్స్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జాతర నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండాలని, అందుకు తగిన సిబ్బందిని కేటాయించాలని ఎంపీడీవోకు సూచించారు. అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించాలని అన్నారు. రోడ్లకు ఇరువైపున ఉన్న ముళ్ళకంపలను తొలగించాలని, ఇబ్బందికరంగా ఉన్న చోట్ల రహదారులకు ఇరువైపులా మొరం పోయించాలన్నారు. జాతరలో అక్రమ మద్యం నియంత్రణకు ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, ఆలయ కార్యనిర్వహణ అధికారి కిషన్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఆర్టీసీ డిఎం అర్పిత, తహసీల్దార్ రాజేష్, ఎంపిడివో వీరేశం, ఇతర అధికారులు పాల్గొన్నారు.




Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**